## తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలి

పాలమూరు, సెప్టెంబర్ 30 : జిల్లాలో వి ద్యుత్ విస్తరణ పను లు వెంటనే ప్రారంభించాలని విద్యుత్ శాఖ వారికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోని తన ఛాంబర్ ఆరో, ఏడో, ఒకటో స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పనులు వెంటనే ప్రారంభించాలని విద్యుత్ శాఖ వారికి సూచించారు. అదేవిధంగా తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

జడ్చర్ల, సెప్టెంబర్ 30 : జడ్చర్లలోని శ్రీనివాస్‌రెడ్డి దవాఖానలో చికిత్స పొందుతున్న ఉదండాపూర్ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనును శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు. శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దవాఖానకు వెళ్లి ఆయనను పరామర్శించారు. అదేవిధంగా పట్టణంలోని అమోఘ దవాఖానలో చికిత్స పొందుతున్న మరో కార్యకర్త చంద్రమౌళిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, సెప్టెంబర్ 30 : మండలంలోని పెద్దాయపల్లి సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు శనివారం షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 18, 19, 20వ తేదీల్లో గ్రామంలో బొడ్రాయి పండుగను నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, గ్రామాధ్యక్షుడు రాజు, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జనార్దన్, లక్ష్మయ్య, మురళీధర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నిజాం పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కల్పించాలి

పాలమూరు, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని జిల్లా సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో జిల్లాలోని బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమానికి డీఈవో రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోలాజికల్ ఉపాధ్యాయులందరూ విధిగా శిక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.



విజేతగా నిలిచిన జట్టును అభినందిస్తున్న మంత్రి

# ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం

**- మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్**

మహబూబ్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : మున్సిపాలిటీలోని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 13వ వార్డు బండమీదిపల్లిలో రూ.33లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ, డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి వార్డులో కనీసం మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో నిరంతరం తాగునీరు, విద్యుత్, ప్రతి కాలనీల్లో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్ లక్ష్మి, నాయకులు యాదగిరి, లింగం పాల్గొన్నారు.

### సీఎంకప్ వాలీబాల్ విజేతలకు అభినందనలు

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సీఎం కప్ టోర్నీలో వాలీబాల్ విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శనివారం స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లా జట్టు క్రీడాకారులను క్రీడాశాఖ మంత్రి డాక్టర్ వీ.శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తాజ్వాల, కలెక్టర్ రవినాయక్, డీవైఎస్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

### దేశంలో ఎక్కడాలేని విధంగా గురుకులాలు

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని మంత్రి డాక్టర్ వీ.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా మైనార్టీ గురుకులాల క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

గురుకులాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మీరు క్రీడల్లో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదుగుతారని ఆకాక్షించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రవీంద్రనాథ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ యాదయ్య, ఆర్ఎల్‌సీ జమీల్, విజిలెన్ అధికారి జమీరుద్దీన్, అలమ్‌బేగ్, నాయకులు మోసీన్‌ఖాన్, సుల్తాన్ పాల్గొన్నారు.

# బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

భూత్పూర్, సెప్టెంబర్ 30 : భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం భూత్పూర్‌కు వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభకు సంబంధించి మూడంచెల భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎస్పీ నర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడిస్తూ ఎన్ఎస్ఎన్ గార్డెన్స్‌లో బ్రీఫింగ్ ఇవ్వడం ఇచ్చినట్లు తెలిపారు. ఫోర్స్ డీటేల్స్ ఏడుగురు ఎస్పీలు, 8మంది అదనపు ఎస్పీలు, 18 మంది డీఎస్పీలు, 55 మంది సీఐలు, 170మంది ఎస్సైలు, 1,640మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్లు, పోలీసు కానిస్టేబుల్స్, హోం గార్డులు ఉంటారని తెలిపారు.

### భూత్పూర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

1. మహబూబ్‌నగర్ టౌన్ నుంచి భూత్పూర్‌కు వెళ్లే భారీ వాహనాలకు అనుమతుల్లేవు. మహబూబ్‌నగర్ వైపు సభకు వచ్చే వాహనాలను సాక్షి టెంపుల్ దగ్గరలోని ఇరు వైపులా గల పార్కింగ్ ప్రదేశాల్లో ప్రార్కింగ్ చేయాలి.
2. హైదరాబాద్, జడ్చర్ల వైపు నుంచి మీటింగ్‌కు వచ్చే వాహనాలు భూత్పూర్ ఫ్లై ఓవర్ ప్రారంభంలో గల కేవీఎన్ ఫంక్షన్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయాలి.
3. నాగర్‌కర్నూల్ వైపు నుంచి మీటింగ్‌కు వచ్చే వాహనాలు కరివెన గేటు వద్ద గల పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయాలి.
4. గద్వాల, కర్నూల్ వైపు నుంచి మీటింగ్‌కు వచ్చే వాహనాలు హైవే మీద గల టాటా మోటర్స్ వెనకాల పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయాలని సూచించారు.

మహబూబ్‌నగర్ పట్టణం నుంచి వచ్చే వాహనాలకు భూత్పూర్ రోడ్లపై అనుమతి లేనందున జడ్చర్ల హైవై మీదుగా హైదరాబాద్ కర్నూల్ వైపు వెళ్లాలి. రాయిచూరు, తాండూర్ వెళ్లా వల్సిన వాహనాలు జడ్చర్ల వద్ద ఫ్లై ఓవర్ దిగి మహబూబ్‌నగర్ పట్టణంలో నుంచి వెళ్లావలాలని తెలిపారు. సభకు అంతరాయం కలుగకుండా, ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా పోలీసులు దారులను మళ్లించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించాలని ఎస్పీ నర్సింహ విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్తున్న జడ్జికి సన్మానం

జడ్చర్లటౌన్, సెప్టెంబర్ 30 : జడ్చర్ల అడిషనల్ కోర్టు జడ్జి చైతన్య అంగారీ మహబూబ్‌నగర్ కోర్టుకు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో జడ్చర్ల కోర్టు ఆవరణలో బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోర్టు జడ్జి టి. లక్ష్మి, అడిషనల్ కోర్టు జడ్జి చైతన్య అంగారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడారు. అడిషనల్ కోర్టు జడ్జి చైతన్యఅంగారీ విధి నిర్వహణలో భాగంగా న్యాయవాదులను సహకరిస్తూ వివిధ కేసులను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేశారన్నారు. అదే విధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జబ్జొ చైతన్య మాట్లాడుతూ జడ్చర్ల న్యాయవాదులు ఎంతో సహకారాన్ని అం దిం చారన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ జవాజి వెంకన్న గౌడ్ తండ్రి జవాజి కేశవులు గౌడ్, నివాసం: ఇ.నం. 5-6-35/E, ఓల్డ్ పాలమూరు, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా వారు అతని ఆస్తి అనగా మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, పాల్కొండ వద్దగల సర్వే నం. 33లోని ప్లాట్ నం.30, విస్తీర్ణం 200 చ.గజాల యొక్క అతని ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ నం. 1107/1983గల అతని బ్యాగ్‌ను అతని ఇంటి నుండి జడ్చర్లకు 28-08-2023న వ్యాపారపరంగా వెళ్తున్నపుడు పోగొట్టుకున్నారు. సదరు సేల్ డీడ్ ఎవరికైనా దొరికినా లేదా ఏవైనా అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు ఉంటే (7) రోజుల కాలంలోగా దిగువ సంతకందారును సంప్రదించవలెను. నియమాల ప్రకారం పై సదరు వ్యక్తి సదరు ఆస్తిపై ఎట్టి అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు లేవని మరియు సదరు సేల్‌డీడ్ పోయినట్లు భావిస్తారు మరియు ఏవైనా తదుపరి క్లెయిమ్‌లు/ హక్కులు పరిశీలించబడవు.

తేది: 29-09-2023

**సయ్యద్ ఫక్రుద్దీన్,** అడ్వకేట్
ఇం.నం. 1-10-38, షాషాబ్‌గుట్ట,
మహబూబ్‌నగర్, సెల్: 9849177932


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

**WANTED**

★ సెక్యూరిటీ గార్డ్స్: 2 సం||ల నుండి 3 సం|| కనీస అనుభవము, వయస్సు: 20 సం||ల నుండి 45 సం||లు, 10th పాస్/ ఫెయిల్, ఎత్తు: 5'6'', 8 గం||ల డ్యూటీ, జీతం: 11,300/- నుండి 13,500/-. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. ఫోన్: 9392382899, 9989121888.
NT-310389

★ వంట మాస్టర్స్ & హెల్పర్స్ కావలెను. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. Ph: 9392382899, 9989121888.
NT-310388

**PLOT FOR SALE**

★ మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED REPORTERS**

★ Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794


## హోరాహోరీగా క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని బోయపల్లి సమీపంలోని ఎండీసీఏ మైదానంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లా అండర్ క్రికెట్ టోర్నీ హోరాహోరీగా కొనసాగుతున్నది. శనివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో పర్పుల్ జట్టు రెడ్ జట్టుపై 5 పరుగుల తేడాతో గెలిచింది. మరో మ్యాచ్‌లో ఆరెంజ్ జట్టు ఎల్లో జట్టుపై 16 పరుగుల తేడాతో గెలిచింది. గెలిచిన జట్లను ఎండీసీఏ సెక్రటరీ రాజశేఖర్ అభినందించారు.

## షటిల్ బ్యాడ్మింటన్ విజేతలు వీరే..

మహబూబ్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : జిల్లాస్థాయి షటిల్‌బ్యాడ్మింటన్ టోర్నీలో డబుల్స్‌లో విజేతగా ఎజాజ్‌అలీ, జీషాన్ నిలిచారు. శనివారం మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం మైదానంలో జరిగిన ఫైనల్‌లో ఎజాజ్‌అలీ, జీషాన్ 21-10, 21-14 సెట్లలో భానుకిరణ్, జోయల్‌పై గెలిచి విజేతగా నిలువాగా, భానుకిరణ్, జోయల్ రన్నర్‌గా నిలిచారు. మూడో స్థానంలో అద్నాన్, సమీర్ నిలిచారు. విజేతలను డీవైఎస్‌వో శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో షటిల్ ప్రతినిధులు రవి, సాదత్‌ఖాన్, వేణుగోపాల్, జగన్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అండర్-17 కబడ్డీ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక స్టేడియం మైదానంలో మహబూబ్‌నగర్ అండర్-17 కబడ్డీ సెలక్షన్ కమ్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ముత్యం హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఎస్‌జీఎఫ్ టోర్నీలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు, కబడ్డీ సంఘం కార్యదర్శి కురుమూర్తి, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

జడ్చర్లటౌన్, సెప్టెంబర్ 30 : మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన శ్రీరాం అనే విద్యార్థి రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాపిరెడ్డి తెలిపారు. జడ్చర్లలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న శ్రీరాం అండర్-19 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల1 నుంచి సదాశివపేటలో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అండర్-19 విభాగంలో శ్రీరాం అడనున్నట్లు తెలిపారు. శ్రీరాంను జడ్చర్ల ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి మొయిన్, శ్రీను, శ్రీహరి అభినందనలు తెలిపారు.

## గ్రామంలో భూసేకరణ చేయొద్దు

మిడ్జిల్, సెప్టెంబర్ 30 : కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని భూసేకరణ స్పెషల్ అదనపు కలెక్టర్ జ్యోతి అన్నారు. మండలంలోని వెలుగొమ్ముల లో ఎంజీకేఎల్‌ఐలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణ కోసం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంజీకేఎల్ఐ వెలుగొమ్ముల నుంచి బుద్ధసముద్రం వరకు కాలువ కోసం భూసేకరణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలువ పనుల్లో భాగంగా భూసేకరణకు వచ్చిన అధికారులతో మా గ్రామం చుట్టు దుందుభీవాగు, కాలువల ద్వారా సాగుకు నీరు పుష్కలంగా ఉందన్నారు. మా గ్రామంలో ఎలాంటి భూసేకరణ చేయరాదని గ్రామస్తులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ, ఆర్ఐ రామాంజనేయులు ఉన్నారు.

### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kalkonda Village కి చెందిన Goundla Govardhan Goud S/o Goundla Basaih Goud, Aged 41 years, Occ: Poultry business R/o H.No.4-12, Main Street, Kalkonda, Ranga Reddy Dist., **Applicant / Borrower,** Goundla AmarnathGoud S/o Goundla Basaiah Goud, Aged 42 years, Occ: Business, R/o H.No.2-71, Damasthapur Village, Marpalli Mandal, Vikarabad Dist., **Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

**Schedule-1:** Residential House plot, in Sy.No. 660 total admeasuring 100 Sq.yards, ward No.15, block No.3, situated within the limits of Bandameedipally H/o Mahabubnagar.
**Bounded by: East:** Plot of others. **West:** land of Ranganna, **North:** Plot of others, **South:** 20 ft. Road

**Schedule-2:** Part of plot, in Sy.No.660 total admeasuring 100 sq.yards, ward No.15, block No.3, situated within the limits of Bandameedipally H/o Mahabubnagar.
**Bounded by: East:** Remaining part of plot, **West:** Plot of Smt. K. Nageshwaramma, **North:** Plot of Golla Ramulu, **South:** 20 ft. Road

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

### బహిరంగ ప్రకటన

తేది:01-10-2023,

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా సల్కేల్ పేట యాదయ్య తండ్రి సల్కేల్ పేట చిన్న రాములు ఈ క్రింద కనబరిచిన ఆస్తిని స్వంతదారు అయిన రతంగపాండు రెడ్డి సేరి తండ్రి కేసిరెడ్డి సేరి దగ్గర కొనదలిచి గృహ ఋణం తీసుకోనుటకై స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పద్మావతి నగర్ కాలని శాఖను సంప్రదించినారు. సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజులను పరిశీలించగా సదరు ఆస్తికి సంబందించిన రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 317/1988 తేది:05-02-1988 లేనందున, విచారించగా వీరికి ఇట్టి ప్లాట్‌ను అమ్మువారయిన, రతంగపాండు రెడ్డి సేరి తండ్రి కేసిరెడ్డి సేరి గారు తేది 04-04-2022, తేది కన్న 15 రోజుల ముందు హౌసింగ్ బోర్డు కాలనీ నుండి భగీరథ కాలనీకి బైకు పై ప్రయాణించు దారిలో పై లింక్ డాక్యుమెంట్ పడి పోయినది అని తెలిపినారు. ఎంత వెతికినా దొరకనందున వారు 04-04- 2022 తేది నాడు రూరల్ పోలీస్ స్టేషన్ మహబూబ్‌నగర్ నందు ఫిర్యాదు చేసినారు. పోలీస్ వారు ప్రయత్నించిన దొరుకనందున, 21-04-2022 వాడు వారు "డాక్యుమెంట్ మిస్సింగ్ సర్టిఫికేట్" జారీ చేసేవారు. అమ్మకందారు అడ్వకేట్ ద్వారా ఈనాడు డైలీ పేపర్‌లో ఇట్టి విషయమై పత్రికా ప్రకటన చేసి యున్నారు. అయినను సదరు డాక్యుమెంట్ దొరుక లేదు. కావున బ్యాంకు వారు సదరు ఆస్తి యొక్క సర్టిఫైడ్ కాపీని పొంది సల్కేల్ పేట యాదయ్య తండ్రి సల్కేల్‌పేట చిన్న రాములు గారికి గృహ ఋణము మంజూరు చేయదలుచు కొన్నారు. అట్టి ఋణ మంజూరి విషయంలో ఎవరికైన, వ్యక్తులకు గాని, సంస్థలకు గాని, ఇతర బ్యాంకులకు గాని ఆక్షేపణలు, హక్కులు, అభ్యంతరములు ఉన్నచో సంభందిత నిజ ధృవ పత్రములతో ఈ క్రింద కనబరిచిన చిరునామాలో ఈ ప్రకటన వెలుబడిన తేది నుండి 7 దినములలో సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికిని ఎట్టి అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు లేవని భావించి బ్యాంకు వారు ఋణ మంజూరి ప్రక్రియను సాగించెదరు. తదుపరి వచ్చు ఎట్టి ఆక్షేపణలు అభ్యంతరాలు, చెల్లనేరవు.

**ఆస్తి షెడ్యూల్ :-** సర్వే నెంబర్ 152/5 & 153/అ/2 లో గల ప్లాట్ నెంబర్: 26, విస్తీర్ణము: 200.00 చ.గ., 167.22 చ.మీ., క్రిస్టియన్ పల్లి గ్రామ పంచాయితి గ్రామము, మహబూబ్‌నగర్ మండలం మరియు జిల్లాలో గలది. (ప్రస్తుతం మహబూబ్‌నగర్ మునిసిపల్ లిమిట్స్‌లో గలది).
**ఇందుకు హద్దులు: తూర్పు:** అరుణమ్మ ప్లాట్, **పశ్చిమం :** 20'.00" రోడ్, **ఉత్తరం :** 30'.00" రోడ్, **దక్షిణం :** ప్లాట్ నెంబర్ 27.

**V.NARASIMHA RAO** Advocate,
H.No.1-4-195, Bayammathota, Mahabubnagar.
Cell:8309645072/9441487699